


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మంగళవారం 29 జులై 2025 పేజీలు 06

ఆదిలాబాద్

మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్


## ప్రజావాణి దరఖాస్తులను అధికారుల సమన్వయంతో పరిష్కరిస్తాం

### - జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య



**మంచిర్యాల ప్రతనిధి,సూర్య మేజర్ న్యూస్ :** ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజలు అందించిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావుతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. జన్నారం, దండేపల్లి మండల వాసులు లక్షెట్టిపేట నుండి దండేపల్లి, జన్నారం మీదుగా నిర్మల్, ఆదిలాబాద్ రాష్ట్ర రహదారులపై పగటివేల భారీ వాహనాల రాకపోకలపై రాష్ట్ర అటవీ శాఖ విధించిన నిషేధాన్ని ఎత్తివేసేలా చర్యలు తీసుకొని మండలాల అభివృద్ధికి తోడ్పడాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కన్నేపల్లి మండలం కన్నేపల్లి గ్రామస్తులు కన్నేపల్లి, ముత్తాపూర్, అంకన్నపేట శివారులలో గల సీలింగ్,అసైన్డ్,ఇనాం,లావుని,ప్రభుత్వ భూములను పొందిన వాటికంటే ఎక్కువగా భూమి అనుభవిస్తున్న వారి భూముల కొలతలు చేయించి నిరుపేదలైన తమకు వ్యవసాయం చేసుకునేందుకు జీవనాధారం కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి పట్టణం టేకుల బస్తీకి చెందినతోట పోచన్న తనకు గల భూమిలో ( మిగితా..2లో )

## బస్తీ దవాఖానాను

### ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్, సూర్య మేజర్ న్యూస్:** జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆకస్మికంగా జిల్లా కేంద్రంలోని కేఆర్‌కే కాలనీలో ఉన్న బస్తీ దవాఖానను



ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్శనలో దవాఖానలో సరిపడినంత మందుల స్టాక్ ఉందో లేదో అనే విషయాన్ని పరిశీలించారు. ( మిగితా..2లో )

## ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :** ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. సోమవారం సిర్పూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన




రేషన్ కార్డులను ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విట్టల్ ,అదనపు కలెక్టర్ డేవిడ్, సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్ల తో కలిసి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అర్హులైన వారికి సంక్షేమ పథకాలను మంజూరు చేస్తుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు పర్యటనలో భాగంగా పట్టణంలోని ఫర్టిలైజర్ షాపులను సందర్శించి ఎరువుల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రైతులకు అందజేస్తున్న మందులకు సంబంధించి రసీదులను తప్పనిసరిగా ఇవ్వాలని సూచించారు. స్టాకు వివరాలను బోర్డుపై రాయాలన్నారు. ఎరువులను పక్కదారి పట్టిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి రోగులకు అందుతున్న వైద్య సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆస్పత్రిలో సరైన మందులు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం అందించాలని నిర్వాహకులకు సూచించారు. నాణ్యమైన బోధనతో పాటు రుచికరమైన భోజనం అందించాలని విద్యార్థుల ఆరోగ్యంపై దృష్టి సారించాలన్నారు. పదవ తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సాధించి ప్రణాళిక ప్రకారం విద్యా బోధన చేయాలన్నారు. పరిసరాల పరిశుభ్రత పాటించాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మోహినుద్దీన్, ఏ డి ఏ మనోహర్, మండల వ్యవసాయ అధికారి, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిష్టాత్మక పథకాల అమలులో వేగం పెంచాలి

### - క్షేత్రస్థాయిలో చురుకుగా పని చేయాలి
### - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్




**నిర్మల్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్** ప్రతిష్టాత్మక ప్రభుత్వ పథకాల అమలు పక్కాగా జరిగేలా అధికారులు క్షేత్రస్థాయిలో చురుకుగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదేశించారు.సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్‌తో కలిసి ఆమె ప్రజల వినతులను స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి, సమస్యలు పరిష్కరించాలని అన్నారు.అనంతరం కలెక్టర్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓలు, సంబంధిత శాఖల అధికారులు నిరంతరం ప్రభుత్వ వసతిగృహాలు, పాఠశాలలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఎరువులు-విత్తనాల దుకాణాలు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు, రేషన్ కార్డుల జారీ, వనమహోత్సవం, ఫీవర్ సర్వేలు, వెటర్నరీ క్యాంపులు, పీఎం ఆవాస్ యోజన వంటి కార్యక్రమాలను అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని ఆదేశించారు. ( మిగితా..2లో )

## నూతన కార్డులు పేదలకు వరం

### - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్,సూర్య మేజర్ న్యూస్** అర్హులైన ప్రతి ఒక్కరికి నూతన రేషన్ కార్డులను అందిస్తామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. సోమవారం సారంగాపూర్ మండలంలోని కౌట్ల గ్రామ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన నూతన రేషన్




కార్డుల పంపిణీ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డితో కలసి ఆమె పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం మంజూరు చేసిన నూతన రేషన్ కార్డులు పేదలకు వరంగా మారాయన్నారు. సారంగాపూర్ మండలంలో 1425 కార్డులు జారీ చేయడం జరిగిందన్నారు. ( మిగితా..2లో )

## ప్రభుత్వ కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేయాలి

### - జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి

**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :** ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం చేపట్టిన కార్యక్రమాలను జిల్లాలో పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. సోమవారం జిల్లాలోని



ఆసిఫాబాద్ నియోజకవర్గ పరిధిలో పర్యటించి వివిధ ప్రభుత్వ కార్యక్రమాల అమలు తీరును పరిశీలించారు. ఇందులో భాగంగా అడ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు, జనకాపూర్ లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, ఆర్ ఆర్ కాలనీ,యుఆర్ఎస్ఆర్ ఆర్ కాలనీలను సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రజలకు అవసరమైన ( మిగితా..2లో )

# వర్షాకాలంలో వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**- వైద్యా విధాన పరిషత్ కమీషనర్ అజయ్ కుమార్**




**లక్షెట్టిపేట,జూలై 28,సూర్య మేజర్ న్యూస్**

వర్షాకాలంలో వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమీషనర్ డాక్టర్ అజయ్ కుమార్ వైద్యులను ఆదేశించారు. సోమవారం పట్టణంలోని 30 పడకల సామాజిక ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన ఆసుపత్రిలో ఉన్నటువంటి సిబ్బంది కొరతను జిల్లా కలెక్టర్ తో సమన్వయం చేసుకుని అతి త్వరలో భర్తీ చేస్తామన్నారు. ముఖ్యంగా మలేరియా, డెంగ్యూ వంటి వాటిపై నిర్లక్ష్యంగా ఉండకూడదని సూపరింటెండెంట్ ఆకుల శ్రీనివాస్ కు సూచించారు. వర్షాకాలంలో వచ్చే వ్యాధుల పట్ల అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.గైనకాలజిస్ట్,స్కానింగ్, ఇతర టెస్ట్లన్నీ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నాయని వివరించారు.అనంతరం పలు వార్డ్స్ ను పరిశీలించి రోగులకు అందుతున్న వైద్య సేవల గురించి వాకబు చేశారు. రోజువారీగా ఎన్ని ఓపీ,ఐపీ కేసులు వస్తున్నాయో వివరాలు తెలుసుకున్నారు. మందులు,ఇతర సిబ్బంది విషయంలో ఇబ్బందులు ఏమైనా ఉంటే తెలుపాలన్నారు. అంతకుముందు స్టేట్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాస్ ఆసుపత్రి పనితీరు, వైద్యులు చేపడుతున్న అవగాహన కార్యక్రమాలను గురించి సూపరింటెండెంట్ ఆకుల శ్రీనివాస్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాస్, డీ సీ హెచ్ ఎస్ డాక్టర్ కోటేశ్వర్, ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆకుల శ్రీనివాస్, డాక్టర్స్ సురేష్, వైద్య సిబ్బంది ఉన్నారు.

**మీరు చేపడుతున్న అవగాహన కార్యక్రమాలు అభినందనీయం.**
**- టి.వి.వి.పి కమిషనర్ అజయ్ కుమార్**

లక్షెట్టిపేట ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆకుల శ్రీనివాస్ వర్షాకాలంలో ప్రభలే వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చేపడుతున్న అవగాహన కార్యక్రమాల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. "ఫ్రైడే - డ్రైడే", దోమల నివారణ, కుక్కకాటు, పాముకాటు, ఇతర వ్యాధులపట్ల వైద్య సిబ్బందితో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆకుల శ్రీనివాస్ కమిషనర్ కు వివరించారు. అంతే కాకుండా " సూర్య మేజర్ న్యూస్ " లో వచ్చినటువంటి వర్షా కాలం బి వ్యాధుల భయం అనే శీర్షికను తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ అజయ్ కుమార్, స్టేట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాస్ లు చదివి ప్రజలకు పత్రికల ద్వారా అవగాహన కల్పిస్తున్న డాక్టర్ ఆకుల శ్రీనివాస్ ను అభినందించారు.



# నూతన కార్డులు పేదలకు వరం

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**మొదటి పేజీ తరువాయి...**

నిర్మల్ నియోజకవర్గంలో మొత్తం 10,325 కార్డులు మంజూరుతో పాటు 2000 పైగా రేషన్ కార్డులలో కుటుంబ సభ్యుల పేర్లను చేర్చడం జరిగిందని తెలిపారు. ఇంకా అర్హులైన వారు మిగిలి ఉంటే మళ్లీ



దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ప్రజలు ఎలాంటి ఆందోళన చెందవద్దని, రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ, అర్హులైన ప్రతి పేద కుటుంబానికి రేషన్ కార్డులు అందించాలన్న రాష్ట్ర ప్రభుత్వ సంకల్పం అభినందనీయం అన్నారు. రేషన్ కార్డులు లేక ఇప్పటివరకు ఇందిరమ్మ ఇండ్లు, పెన్షన్లు రానివారికి వెంటనే మంజూరు చేయాలన్నారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్ ఆది, అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీవో రత్న కళ్యాణి, తహసీల్దార్ శ్రీదేవి, ఎంపీడీవో లక్ష్మీకాంత్, ఇతర అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

## ప్రతిష్ఠాత్మక పథకాల అమలులో వేగం పెంచాలి

**- క్షేత్రస్థాయిలో చురుకుగా పని చేయాలి**

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**మొదటి పేజీ తరువాయి...**

వర్షాకాలం నేపథ్యంలో మండలాల్లో అధికారులు అప్రమత్తంగా ఉండాలని,ప్రాణ,ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. వర్షాల ప్రభావిత ప్రాంతాల్లో తహసీల్దార్లు, ఎంపీడీఓలు,పోలీస్ అధికారులు పర్యటించి పరిస్థితిని సమీక్షించాలని పేర్కొన్నారు.సీజనల్ వ్యాధుల నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధుల నివారణకు వైద్య,పంచాయతీ, మున్సిపల్ శాఖల మధ్య సమన్వయం అవసరమని చెప్పారు. బాధితులకు వెంటనే వైద్యం అందించాల్సిన బాధ్యత సంబంధిత అధికారులదేనని స్పష్టం చేశారు. ప్రతి ఓపి రోగికి జ్వరాల పరీక్షలు చేయాలని, ముందస్తు వైద్యం అందించాలని సూచించారు.విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి శు క్రవారం స్కూల్ డే నిర్వహించాలని, వంటకాలు మెనూ ప్రకారం తయారవుతున్నాయా, కూరగాయల నాణ్యత, వంట సరుకుల పరిశుభ్రత వంటి అంశాలను ప్రత్యేక అధికారులు పరిశీలించాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగంగా కొనసాగుతున్నదని, గ్రౌండింగ్ ప్రక్రియను మరింత ముమ్మరంగా చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో వివిధ జిల్లా శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేయాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి**

**మొదటి పేజీ తరువాయి...**

అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందని, ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని, పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. హాజరు రిజిస్టర్ ను పరిశీలించి వైద్యులు, సిబ్బంది విధుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని, సమయపాలన పాటించాలని తెలిపారు. నిరుపేదలకు ప్రభుత్వం అందించిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ప్రభుత్వం ఇసుకను ఉచితంగా అందిస్తుందని, లబ్ధిదారులు వినియోగించుకోవాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, మధ్యాహ్న భోజనంలో మెనూ ప్రకారం పోషకాహారాన్ని అందించాలని, విద్యార్థులకు శుద్ధమైన త్రాగునీటిని ఇవ్వాలని తెలిపారు. విద్యార్థులతో మాట్లాడి మధ్యాహ్న భోజనం నాణ్యత, విద్యాబోధన పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను అధికారుల సమన్వయంతో పరిష్కరిస్తాం - జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య

**మొదటి పేజీ తరువాయి...**



వేరొక వ్యక్తి ఇల్లు ఉన్నట్లుగా తప్పుడు సమాచారంతో ఇంటి నెంబరు పొంది పట్టా తీసుకున్నాడని,ఈ విషయమై విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. చెన్నూరు మండలం కిష్టంపేట గ్రామానికి చెందిన బొమ్మ శ్రీనివాస్ తన తండ్రి పేరిట కాంబోజీ పేట శివారులో భూమి ఉంది, ఇట్టి భూమిని తమకు తెలియకుండా వేరొకరు అక్రమంగా పట్టా చేసుకున్నారని, ఈ విషయమై సమగ్ర విచారణ జరిపి తన పేరిట విరాసత్ పట్టా మార్పు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కాసిపేట మండలం ధర్మారావుపేట గ్రామానికి చెందిన ముక్కిడి మల్లయ్య, ఏనుగు జనార్దన్ రెడ్డి రాళ్లవాగు ప్రాజెక్ట్ క్రింద కాలువ నిర్మాణంలో తమ భూమి పోయిందని, నష్ట పరిహారం ఇప్పించాలని కోరుతూ వేరువేరుగా దరఖాస్తులు అందజేశారు. బెల్లంపల్లి మండల కేంద్రానికి చెందిన రాదండి లావణ్య తన పేరిట చెన్నూర్ శివారులో గల భూమిలో కొందరు అక్రమంగా వెంచర్ ఏర్పాటు చేస్తున్నారని, ఈ విషయమై తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కాసిపేట మండలం ధర్మారావుపేట గ్రామస్తులు తమ దరఖాస్తులో తమ గ్రామ ఊర చెరువుకు చేపల పెంపకానికి వేలం పాట నిర్వహించాలని కోరారు. పెద్దపల్లి జిల్లాకు చెందిన మొహమ్మద్ నిక్షత్ తబస్సుమ్ తాము 12 సం.ల క్రితం పెద్దపల్లి పట్టణానికి వచ్చామని, తమ రేషన్ కార్డు బదిలీ చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో 72 దరఖాస్తులు వచ్చాయని, ప్రతి దరఖాస్తును క్షేత్ర స్థాయిలో పరిశీలించి పరిష్కరించే విధంగా అధికారుల సమన్వయంతో కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డుల పంపిణీ

**కాసిపేట జూలై 28 సూర్య మేజర్ న్యూస్**

కాసిపేట మండలం ముత్యంపల్లి రైతు వేదికలో సోమవారం రేషన్ కార్డులు పంపిణీ చేశారు. మండలంలో మొత్తం 380 కొత్త రేషన్ కార్డులను తహశీల్దార్ భోజన్న లబ్దిదారులకు అందజేశారు. రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరం జరుగుతుందని ఎవ్వరూ కూడా ఆందోళన చెందొద్దని తెలిపారు.



మండల అధ్యక్షులు రత్నం ప్రదీప్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీమెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్ ఐలు కమల, లింగయ్య,ఏఈఓ శ్రీధర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు రౌతు సత్తయ్య, మైదం రమేష్, గోలేటి స్వామి, రేషవేణి ఓదెలు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# బస్తీ దవాఖానా ను

**ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**మొదటి పేజీ తరువాయి...**

అలాగే రోగులకు అందుతున్న వైద్య సేవల నాణ్యత పై అధికారులను ప్రశ్నించారు. దవాఖాన నిర్వహణకు సంబంధించిన రిజిస్టర్లను , రోగుల నమోదు వివరాలను, ఔషధాల జాబితాను,స్టోర్ రూమ్,అటెండెన్స్ రిజిస్టర్, ప్రయోగశాల పరీక్షలు నమోదు చేస్తున్నది లేనిది , మందులు ప్రాపర్ గా ఉన్నాయా లేవా, ఓఆర్ఎస్ ప్యాకెట్స్ అందుబాటులో ఉన్నాయా లేదో చెక్ చేశారు. ఆసుపత్రికి వచ్చిన రోగులతో మాట్లాడుతూ వైద్యసేవలు అందిస్తున్న తీరును అడిగి తెలుసుకొని, వర్షాకాలం లో తగు జాగ్రత్తలు తీసుకోవాలని, పరిశుభ్రత పాటిస్తూ శు భ్రంగా ఉనాడాలని సూచించారు వైద్యసిబ్బంది తో మాట్లాడి, వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని, ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలనే దిశగా కొన్ని సూచనలు చేశారు. ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాల అమలులో పారదర్శకత, సమర్థత ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ డి శ్రీనివాస్, స్టాఫ్ నర్స్ సుమలత,ల్యాబ్ టెక్నీషియన్ వెంకన్న,తదితరులు ఉన్నారు.

## అడుగడుగునా గుంతలు అనునిత్యం ప్రమాదాలు

**సారంగాపూర్, జులై 28, సూర్య మేజర్ న్యూస్**

కంకెట గ్రామం నుండి మలక్ చించోలి ఎక్స్ రోడ్ వరకు రోడ్డు అడుగడుగున గుంతలతో అనునిత్యం ప్రమాదాలకు నేలువుగా మారింది.కంకట,వైకుంఠాపూర్ గ్రామాలకు చెందిన ప్రజలు వివిధ



పనుల నిమిత్తం ఇదే రోడ్డు గుండా మండల కేంద్రానికి చేరుకుంటారు.బైంసా వైపు నుండి అడెల్లి అమ్మవారి ఆలయానికి చేరుకోవడానికి దగ్గర మార్గం కావడంతో ఈ రోడ్డుపైనే భక్తులు అధిక సంఖ్యలో ప్రయాణిస్తూ ఉంటారు.ఈ రోడ్డుపై వెళ్లేందుకు వాహనదారులు జంకుతున్నారు అంటే,పరిస్థితిని మనం అర్థం చేసుకోవచ్చు.అడుగడుగున గుంతలు,ఇరుకైన కల్వర్టులు ప్రమాదాలకు ప్రధాన కారణం.దాదాపు మూడున్నర కిలోమీటర్ల రోడ్డు పూర్తిగా చెడిపోయిందని,గుంతలలో నీరు నిలిచి ప్రయాణించడానికి కష్టంగా ఉందని,స్థానికులు వాపోతున్నారు.ఇరుకైన రోడ్డు, భారీ గుంతలు ఉండడంతో నిత్యం ప్రమాదాలు సంభవిస్తున్నాయని,గత ఆరు ఏడు సంవత్సరాలుగా ఆర్ అండ్ బి అధికారులు కనీస మరమ్మతులను కూడా చేపట్టడం లేదని, సంబంధిత అధికారులు ఇకనైనా స్పందించి త్వరితగతిన రోడ్డు నిర్మాణాన్ని చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

### నూతన రేషన్ కార్డులను పంపిణీ

## ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి

**సారంగాపూర్, జూలై 29, సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 2118 మంది లబ్ధిదారులకు నూతనంగా మంజూరైన రేషన్ కార్డులను బీజేఎల్పి నేత నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి సోమవారం రోజు మలక్



చించోలి ఎక్స్ రోడ్ వద్ద గల కరుణాకర్ రెడ్డి ఫంక్షన్ హాల్ లో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని సంక్షేమ పథకాలకు రేషన్ కార్డు కీలకమని, గత కొద్దిసంవత్సరాలుగా రేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్న ప్రజలకు ఇది శుభ పరిణామం అని ఆయన అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డును అందించడం జరుగుతుందని, ఇంకా ఎవరైనా దరఖాస్తు చేసుకొని వారు ఉంటే నూతన రేషన్ కార్డుల కొరకు దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, జాయింట్ కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డిఓ రత్న కళ్యాణి, మండల ఎమ్మార్వో శ్రీదేవి, మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, సీనియర్ నాయకులు రావుల రామ్నాథ్,బిజెపి అధ్యక్షులు నరేష్, తదితరులు పాల్గొన్నారు.

### ఇందిరమ్మ లబ్ది దారులు త్వరగా ఇండ్లు

## పూర్తి చేసుకోవాలి-ఎంపిడిఒ ప్రసాద్

**కౌటాల 28 జులై సూర్య మేజర్ న్యూస్**

మండలములోని ఇందిరమ్మ పైలట్ గ్రామం నాగెపల్లిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పురోగతి ఎం పి డి ఓ ప్రసాద్ సోమవారం పరిశీలించారు. లబ్దిదారులు



త్వరగా ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసుకునే విధంగా ప్రోత్సాహించ వలసినదిగా మరియు ఎప్పటికప్పుడు చెల్లింపులు వచ్చే విధంగా ఇంటి యజమానితో పాటు ఇంటి నిర్మాణ దశ కనిపించే విధంగా ఇందిరమ్మ మొబైల్ ఆప్ లో ఫోటోలు తీసి అప్లోడ్ చేయవలసినదిగా కార్యదర్శికి సంధ్య కు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు

## నవోదయ దరఖాస్తు కు నేడే ఆఖరు

**ఖానాపూర్ జూలై 28 సూర్య మేజర్ న్యూస్**

దేశవ్యాప్తంగా నిర్వహించనున్న జవహర్ నవోదయ విద్యాలయ ఆరవ తరగతి ప్రవేశ పరీక్ష దరఖాస్తుకు జూలై 29 చివరి రోజు అని విద్యావేత్త శంకర్ ఒక ప్రకటనలో తెలిపినారు. ప్రస్తుతం ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థులు జూలై 29 నాడు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ప్రవేశ పరీక్ష 2025 డిసెంబర్ 13 న జరగనున్నట్లు ఆయన తెలిపారు.

## బిందు సేద్యం పరికరాల రాయితీని రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### -ఉద్యానవన అధికారి స్పందన

**ఖానాపూర్ రూరల్ సూర్య మేజర్ న్యూస్**

డ్రిప్ ఇరిగేషన్ కు అవసరమైన పరికరాలు రాయితీపై లభిస్తున్నాయని, వాటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఉద్యానవన అధికారిని స్పందన తెలిపినారు. ఖానాపూర్ మండలంలోని బావాపూర్ గ్రామంలో సాగు చేస్తున్న పసుపు, పత్తి పంటలను ఆమె సందర్శించినారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిందు సేద్యం పరికరాలను షెడ్యూల్ తెగలు, షెడ్యూల్డ్ కులాల రైతులకు 100% రాయితీపై, వెనుకబడిన తరగతుల




రైతులకు 90 శాతం రాయితీపై, ఇతర వర్గాలకు 80% రాయితీపై ఇస్తున్నట్లు ఆమె తెలిపినారు. బిందు సేద్యం ద్వారా నీటిని పొదుపుగా ఉపయోగించుకోవచ్చని, ఎరువులు, ఇతర పోషకాలను నీటితో కలిపి మొక్కలకు అందించవచ్చు అని, ఈ విధానంలో నేల ఉపరితలం తక్కువగా తడుస్తుంది కాబట్టి కలుపు మొక్కలు పెరిగే అవకాశం తగ్గుతుందని అన్నారు. తుంపర్ల సేద్యం పరికరాలపై కూడా సబ్సిడీ ఇస్తున్నట్లు ఆమె తెలిపినారు. ఖానాపూర్, కడెం, పెంబి, దస్తురాబాద్ రైతులు బిందు, తుంపర్ల సేద్యం చేయాలని కోరినారు.

## రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన 40 వేల కోట్ల రూపాయల బకాయిలను వెంటనే చెల్లించాలి

### -లాభాల్లో 35 % వాటాను చెల్లించాలి

**శ్రీరాంపూర్, జూలై 28, సూర్య మేజర్ న్యూస్:**

సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి శ్రీరాంపూర్ బ్రాంచ్ ఆధ్వర్యంలో సోమవారం రోజున ఆర్కే5 గనిలో ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య మాట్లాడుతూ, సింగరేణి సంస్థకు వచ్చిన లాభాలను వెంటనే ప్రకటించి లాభాల్లో 35 శాతం లాభాల వాటాను కార్మికులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గతంలో గుర్తింపు కార్మిక సంఘం టీబీజీకేఎస్ ఉన్న కాలంలో ఒక్క స్ట్రక్చర్ సమావేశం కూడా జరగలేదని ఏఐటియుసి గుర్తింపు కార్మిక సంఘం గా గెలిచిన వెంటనే యాజమాన్యంతో మాట్లాడి స్ట్రక్చర్ సమావేశాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఇప్పటివరకు మూడు స్ట్రక్చర్ సమావేశాలు జరిగాయని స్ట్రక్చర్ సమావేశాల్లో కార్మికుల సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని అందులో యాజమాన్యం కొన్ని అంగీకరించడం జరిగిందని అంగీకరించిన సమస్యలను సర్కులర్ ద్వారా జారీ చేయడం జరిగిందన్నారు. కార్మికుల సొంత ఇంటి కల నెరవేర్చగా యాజమాన్యంతో చర్చించడం జరిగిందని దానికి యాజమాన్యం కమిటీ వేసిందని త్వరలోనే కమిటీ రిపోర్టు రాగానే కార్మికుల సొంతింటి కల నెరవేడుతుందన్నారు. తాము గుర్తింపు సంఘం గా గెలిచిన తర్వాత ఉద్యోగస్తుల పిల్లలకు వయోపరిమితి 35 సంవత్సరాల నుండి 40సంవత్సరాల వరకు పెంచడం జరిగిందన్నారు. వివిధ కారణాల చేత డిస్మిస్ అయిన జెవెన్ఈటి లను వెంటనే



తీసుకోవడానికి యాజమాన్యాన్ని ఒప్పించి అగ్రిమెంట్ చేసుకోవడం జరిగిందన్నారు. అదేవిధంగా డిస్మిస్ అయిన కార్మికులందరికీ ఒక అవకాశం ఇవ్వాలని యాజమాన్యంపై ఒత్తిడి తీసుకురావడం జరుగుతుందన్నారు. త్వరలో వారిని కూడా విధుల్లోకి తీసుకునే విధంగా ప్రయత్నిస్తామన్నారు. మారుపేరులతో పెండింగ్లో ఉన్న సమస్యలను పరిష్కరించి వారి పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వడం కోసం యాజమాన్యంతో మాట్లాడి ఒప్పించడం జరిగిందన్నారు త్వరలో ఆ సమస్య కూడా పరిష్కారం అవుతుందన్నారు. కోల్ ఇండియాలో కార్మికులకు చెల్లిస్తున్న పేర్క్స్ పై ఇన్కమ్ టాక్స్ ను మనకు కూడా సింగరేణి యాజమాన్యమే చెల్లించాలన్నారు. ఏఐటీయూసీ చేసిన ప్రతి పనిని మా ప్రభుత్వం చేస్తుందని ఐఎన్టీయూసీ నాయకులు ప్రచారం చేస్తున్నారని కార్మికుల పై నిజంగా చిత్తశుద్ధి ఉంటే ప్రభుత్వం ద్వారా సింగరేణి సంస్థకు రావలసిన 40 వేల కోట్ల రూపాయల బకాయిలను చెల్లించే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలన్నారు. గుర్తింపు కార్మిక సంఘంగా ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీల నెరవేర్చే దిశగా ఏఐటీయూసీ పోరాడుతుందని వారు ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ముష్కె సమ్మయ్య, బ్రాంచ్ ఎస్ కే బాజీ సైదా, జిఎం కమిటీ చర్చల ప్రతినిధులు సంపత్, బద్రి బుచ్చయ్య, ఏరియా కార్యదర్శి మూడ సుధాకర్, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ బెల్లంపల్లి రీజియన్ కార్యదర్శి అఫ్రోజ్ ఖాన్, ఫిట్ కార్యదర్శి గునిగంటి నర్సింగరావు, సహాయ కార్యదర్శి లక్కిరెడ్డి సత్తిరెడ్డి, నాయకులు మాడగొని మల్లేష్, జిపి రావు, శ్రీకాంత్ సంగరాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## అనర్హులను తొలగించమంటే కేసులు నమోదు చేస్తారా

### -అధికారులపై మండిపడ్డ నర్వడే గ్లోబల్ హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు

**ఖానాపూర్ టౌన్ సూర్య మేజర్ న్యూస్**

ఖానాపూర్ పట్టణంలోని కొమురం భీమ్ చౌరస్తా దగ్గర గల డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలోని అనర్హులను తొలగించమంటే కేసులు నమోదు చేస్తారా, తమాషాలు చేస్తున్నారా అని అధికారులపై నర్వడే గ్లోబల్ హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ ఖానాపూర్ మండల అధ్యక్ష కార్యదర్శులు మురళి,



భూమేష్లు మండిపడ్డారు. సోమవారం పట్టణంలోని డబుల్ బెడ్ రూమ్ల కాలనీలో పర్యటించి ఇండ్లను పరిశీలించినారు. అధికార యంత్రాంగం వైఫల్యంతోనే అనర్హులకు ఇండ్లు మంజూరైనాయని అన్నారు. సకాలంలో అనర్హుల తొలగింపు సర్వేను పూర్తి చేసి, అర్హులకు ఇండ్లు కేటాయించాలని డిమాండ్ చేసినారు. లేనియెడల సర్వడే గ్లోబల్ హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పేదలకు మద్దతుగా చట్టబద్ధంగా ముందుకు వెళ్తామని హెచ్చరించారు.

## అడవుల రక్షణలో భాగస్వాములు అవుదాం

**దస్తురాబాద్,జులై 28 సూర్య మేజర్ న్యూస్:**

అడవుల రక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కడెం ఎఫ్ ఆర్ ఓ గీతా రాణి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని జెడ్పి ఉన్నత పాఠశాలలో ఈనెల 29న టైగర్ డే దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు అడవుల రక్షణ టైగర్ డే పై వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ అడవులను రక్షించుకున్నప్పుడే మానవ మనుగడ సాధ్యమన్నారు. పకృతితోనే మానవ మనుగడ, జీవవైవిద్యం సాగుతుందని వాటిని రక్షించుకునే బాధ్యత మన అందరి పైన ఉందన్నారు. కవ్వాల్ అభయ అరణ్యంలో పులుల సంరక్షణ కోసం కృషి చేస్తున్నామన్నారు. అనంతరం వ్యాసరచన పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి గంగాధర్, ఉపాధ్యాయులు, ఎఫ్ఎస్ఓ కింగ్ ఫిషర్, ఎఫ్ బి ఓ లు రవి, సుమాన్, ట్రాకింగ్ ఫోర్ సిబ్బంది శ్రీనివాస్, గంగాధర్, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.



ప్రజల ఆరోగ్య పరిరక్షణే

# ప్రభుత్వ ధ్యేయం

**- త్వరలో రాష్ట్రంలో 1690 వైద్యుల పోస్టుల భర్తీకి చర్యలు - అప్రమత్తత తోనే సీజనల్ వ్యాధులు అంతగా నమోదు కావడం లేదు**

**- రాష్ట్ర వైద్య విధాన పరిషత్ కమిషనర్ అజయ్ కుమార్**



**బెల్లంపల్లి, జులై 28, సూర్య మేజర్ న్యూస్:** రాష్ట్రంలో ప్రజలను ప్రభుత్వం అప్రమత్తం చేయడంతోనే సీజనల్ వ్యాధుల కేసులు అంతగా నమోదు కావడం లేదని రాష్ట్ర వైద్య విధాన పరిషత్ కమిషనర్ విజయ్ కుమార్ తెలిపారు. సోమవారం సాయంత్రం బెల్లంపల్లి పట్టణంలోని ప్రభుత్వ ఏరియాస్పత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య విధాన పరిషత్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం. కోటేశ్వర్, ప్రభుత్వ ఏరియాసు పత్రి సూపరిండెంట్ డాక్టర్ జీడి. రవికుమార్ వైద్య సిబ్బందితో సీజనల్ వ్యాధులపై సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో వైద్య విధాన పరిషత్ పరిధిలోగలఆస్పత్రుల్లో త్వరలో 1690 వైద్యుల పోస్టుల భర్తీకి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. బెల్లంపల్లి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో వైద్య నిపుణుల నియామకంతో పాటు ఇక్కడ సిటీ స్కానింగ్, ఎంఆర్ఐ స్కానింగ్ సెంటర్, బ్లడ్ బ్యాంకు లను ఏర్పాటు చేసేందుకు అన్ని విధాల చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అందుకు సంబంధించిన ప్రతిపాదనలు వెంటనే పంపాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. అంతే కాకుండా మాతా శిశు ఆసుపత్రి ఏర్పాటు చేసే విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉందని రానున్న రోజుల్లో ఇక్కడ ఏర్పాటు చేస్తామన్నారు. మంచిర్యాల జిల్లాలో గత ఏడాది సీజనల్ మలేరియా కేసులు 200 నమోదు కాగా నేడు ఈ సంఖ్య 20 కి తగ్గి పోయిందన్నారు. సీజనల్ వ్యాధులకు సంబంధించిన అన్ని రకాల మందులు ఆస్పత్రుల్లో అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ ఆస్పత్రిలో పోస్టుమార్టం గది, ప్రహరీ గోడ కు నిధులు మంజూరు చేయాలని అధికారులు కమిషనర్ ను కోరారు అందుకు ఆయన సానుకూలంగా స్పందించారు. ఆసుపత్రి నిర్వహణ తీరు చాలా బాగుందని కమీషనర్ పేర్కొన్నారు. ఇలానే మైంటైన్ చేయాలని వైద్యులకు సూచించారు. వార్డుల్లో పర్యటించి చికిత్స పొందుతున్న రోగులకు అందిస్తున్న సేవలను రోగులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట రాష్ట్ర బయో మెడికల్ ఇంజనీర్ శ్రీనివాస్, వైద్యులు డాక్టర్ షబ్బీర్ రహ్మద్, డాక్టర్ కిరణ్ కుమారి, మూర్తి, తదితరులు ఉన్నారు..

## నష్టపరిహారం అందజేత

**కాసిపేట, జులై 28, సూర్య మేజర్ న్యూస్**

కాసిపేట మండలంలోని రొట్టెపల్లి అటవీ శివారు ప్రాంతంలో పెద్దపులి దాడిలో మృతి చెందిన లేగ దూడ యజమానికి సోమవారం బెల్లంపల్లి అటవీ క్షేత్రాధికారి పూర్ణచందర్ 8000 రూపాయలు




నష్టపరిహారం అందజేశారు. అటవీ క్షేత్ర అధికారి మాట్లాడుతూ వన్యప్రాణుల దాడుల్లో మృతి చెందిన పశువులకు అటవీశాఖ వారు వెంటనే స్పందించి 24 గంటల్లో నష్టపరిహారం అందించడం జరుగుతుందని, వన్యప్రాణులను సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, పెద్దపులి తిరుమలాపూర్,రొట్టెపల్లి, వెంకటాపూర్ పరిసర అటవీ ప్రాంతంలో తిరుగుతుంది కావున పశువుల కాపర్లు సమీప చేనులలో పనిచేసే రైతులు అప్రమత్తంగా ఉండాలని అడవి లోపలికి వెళ్ళకూడదని ,పెద్దపులికి సంబంధించిన ఆనవాళ్లు కనిపించినచో వెంటనే స్థానిక అటవీ సిబ్బంది కి తెలిపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ముత్యంపల్లి డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ బి ప్రవీణ్ నాయక్, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ సత్య నారాయణ, ధర్మరావుపేట ఎఫ్ బి ఓ లు యుగంధర్, కుమారస్వామి పాల్గొన్నారు.

## కేసు నమోదు

**కాసిపేట, జులై 28, సూర్య మేజర్ న్యూస్**

కాసిపేట మండలంలోని ముత్యంపల్లి గ్రామానికి చెందిన గిన్నె సతీష్ ముత్యంపల్లి గ్రామంలోని పెద్దమ్మ గుడి సమీపంలో రోడ్డుపైన ఈ నెల 27వ తేదీన నడుచుకుంటూ వెళుతుండగా ఎదురుగా బైక్ మీద వస్తున్న అదే గ్రామానికి చెందిన ముదురకోల రాజు, ఆవుల రాజేందర్ లు బైకు పై వేగంగా రాగా, నెమ్మదిగా వెళ్ళమని గిన్నె సతీష్ చెప్పగా వారిద్దరూ కలిసి గిన్నె సతీష్ ను తిట్టి, చేతులతో ముఖం మీద కొట్టి నెట్టివేయగా రోడ్డు ప్రక్కన గల బండమీద పడగా గిన్నె సతీష్ కు తలకు, ముఖానికి రక్త గాయాలు కాగా బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లి అక్కడ నుండి మెరుగైన చికిత్స కోసం మంచిర్యాల ప్రభుత్వ హాస్పిటల్ తీసుకెళ్లారని సతీష్ చెల్లె ముత్యాల లత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు కాసిపేట ఎస్ఐ ఆంజనేయులు తెలిపారు.

## ఎస్ఐలకు సన్మానం

**కాసిపేట, జులై 28, సూర్య మేజర్ న్యూస్**

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ,ఏఐటియుసి ఆధ్వర్యంలో కాసిపేట




పోలీస్ స్టేషన్లో నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై ఆంజనేయులు ను, దేవాపూర్ ఎస్ఐ గా భాధ్యతలు స్వీకరించిన గంగారాం లను శాలువా, బొకేతో సన్మానించారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి దాగం మల్లేష్, తాపీ సంఘం జిల్లా కార్యదర్శి జాడి పోశం,, దాడి గట్టయ్య, కురిసింగ హనుమంతు, పులి శంకర్, బందారి సత్తయ్య,



దాగం రాజలింగం, గంగాధరి రాజన్న, బందారి సత్తయ్య, సంగం శ్రీనివాస్, భోగి సత్తయ్య, కాలువ రాజేశం, బిజ్జురి రాజారాం, రెడ్డి లక్ష్మణ్, గట్టు సర్వేశం తదితరులు పాల్గొన్నారు.

## మోటార్ డ్రైవింగ్ లైసెన్స్ కోల్పోయిన యువకుడు

**కడెం,జులై 28, సూర్య మేజర్ న్యూస్ :**

కడెం నుండి లింగాపూర్ కు ప్రయాణిస్తున్న యువకుడు తన డ్రైవింగ్ లైసెన్స్ ను కోల్పోయిన ఘటన 13 రోజుల క్రితం చోటుచేసుకుంది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం కడెం మండలం లింగాపూర్ గ్రామానికి చెందిన అనపర్తి కళ్యాణ్, తన స్వంత పని నిమిత్తం లింగాపూర్ నుండి కడంకు వచ్చి, పని ముగిసిన అనంతరం తిరుగు ప్రయాణంలో కడం నుండి లింగాపూర్ వెళ్తున్న సమయంలో మార్గమధ్యంలో తన జేబు నుండి డ్రైవింగ్ లైసెన్స్ కింద పడిపోయింది అని అన్నాడు. అనంతరం తన మిత్రులతో కలిసి ఎంత వెతికినా లైసెన్స్ దొరకలేదు అని బాధిత కళ్యాణ్ తెలిపాడు. తన డ్రైవింగ్ లైసెన్స్ నంబర్ టిఎస్1820200002068 అని తెలిపాడు. దయచేసి ఆర్టీఏ అధికారులు మరల తన డ్రైవింగ్ లైసెన్స్ ఇప్పించాలని, బాధిత అనపర్తి కళ్యాణ్ ఆర్టిఏ అధికారులను కోరుతున్నాడు.

## ఆదాయపు పన్ను రిటర్న్స్ గడువు పొడగింపు

**- బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఎం. విజయ భాస్కర్ రెడ్డి.**



**బెల్లంపల్లి,సూర్య మేజర్ న్యూస్:**

ఆదాయపు పన్ను శాఖ గత 2024- 25 ఆర్థిక సంవత్సరం ఆదాయ పన్ను రిటర్న్ గడువును సెప్టెంబర్ 15వ తేదీ వరకు పొడిగించినట్లు బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఎం. విజయ భాస్కర్ రెడ్డి సోమవారం ఓ ప్రకటన ద్వారా తెలియజేశారు. జులై 31వ తేదీ ఉన్న వరకు ఐటీ రిటర్న్స్ దాఖలా గడువును ఆదాయపు పన్ను శాఖ ఇటీవలే సెప్టెంబర్ 15వ తేదీ వరకు పొడిగించిందని అన్నారు. కావున బెల్లంపల్లి ఏరియాలోని సింగరేణి ఉద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని నిర్ణీత గడువు లోగా రిటర్న్స్ సమర్పించాలని అన్నారు. సరైన ఆదాయ, వ్యయ పత్రాలు సమర్పించి వెంటనే ఆన్లైన్ లో పొందుపరచాలని సూచించారు.

## రోడ్డు నిర్మాణానికి అనుమతి ఇవ్వండి

**ఆదిలాబాద్, జులై 28, సూర్య మేజర్ న్యూస్ :**


బేల మండలంలో గల గణేష్ పూర్ (గ్రామం నుండి రాయ్ పూర్(కే) రాయ్ పూర్ (టి)గ్రామాలకు వెళ్ళడానికి రోడ్డు సౌకర్యం కల్పించాలని సోమవారం యువజన కాంగ్రెస్ ఆదిలాబాద్ అసెంబ్లీ ఉపాధ్యక్షుడు సామ రూపేష్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా అటవీ శాఖ అధికారి ప్రశాంత్ బాజీరావు పాటిల్ కు వినతి పత్రం అందజేశారు. ఈ గ్రామాలకు రోడ్డు మంజూరు అయినందున ప్రస్తుతం అటవీ శాఖ పరిధిలో ఉన్న ఈ రోడ్డు నిర్మాణానికి అటవీ శాఖ ద్వారా అనుమతి ఇచ్చి ప్రజల ఇబ్బందులు దృష్టిలో ఉంచుకొని రోడ్డు సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. కలిసిన వారిలో వికాస్, భీమ్రావు, అరుణ్ తదితరులు ఉన్నారు.



## మీ - సేవా కేంద్రాలు నిబంధనల ప్రకారం రుసుము వసూలు చేయాలి - డిస్ట్రిక్ట్ మేనేజర్ గౌతమ్ రాజ్

**ఆసిఫాబాద్ ప్రతినిధి,జులై 28, సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలోని మీ-సేవ కేంద్రాలలో వివిధ సేవలకు నిర్ణయించిన ప్రకారం వసూలు చేయాలని, నిబంధనలు ఉల్లంఘించి అధిక రుసుము చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ - డిస్ట్రిక్ట్ మేనేజర్ చాపిడి గౌతమ్ రాజ్




తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని జనకాపూర్ లో గల మీ - సేవ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి సిటిజన్ చార్టర్, ధ్రువపత్రాల నమోదు రిజిస్టర్ నిర్వహణ, ఫిర్యాదుల నంబర్ వంటి వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఈ - డిస్ట్రిక్ట్ మేనేజర్ మాట్లాడుతూ మీ- ఎవ కేంద్రాలలో ప్రభుత్వ నిర్దేశిత ధరలకు విరుద్ధంగా అధికంగా వసూలు చేస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. కుల ధ్రువీకరణ పత్రాల జారిపై నూతన సేవలు అమలులో ఉంటుందందున మీ-సేవా నిర్వాహకులు నిబంధనలను పాటించాలని సూచించారు. ధ్రువపత్రాల జారిపై అధికారులు చేస్తే చర్యలు తీసుకుంటామని, ఎవరైనా అధిక రుసుము వసూలు చేసినట్లయితే ప్రజలు 1100 ఫ్రీ నెంబర్లో, ఈ సందర్భంగా ఈ - డిస్ట్రిక్ట్ మేనేజర్ నంబర్ 7995016036లో ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు.

## ఖేలో ఇండియా సిటీ విమెన్స్ లీగ్ లో బెల్లంపల్లి విద్యార్థినుల ప్రతిభ

**బెల్లంపల్లి, జులై 28, సూర్య మేజర్ న్యూస్:** ఈ నెల 27వ తేదీన సంగారెడ్డిలో జరిగిన ఖేలో ఇండియా సిటీ విమెన్స్ లీగ్లో బెల్లంపల్లి పట్టణంలోని మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాల లోని విద్యార్థినులు పాల్గొన్నారు. కే. వైష్ణవి 42 కిలోగ్రామ్ ల విభాగంలో, తమన్నా 39 కిలోగ్రామ్ ల విభాగంలో, కరిష్మా 48 కిలోగ్రామ్ విభాగంలో పాల్గొనగా, అయేషా 45 కిలోగ్రామ్ విభాగంలో పాల్గొని 3వ స్థానాన్ని కైవసం చేసుకుంది. వీరిని బెల్లంపల్లి మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ నీలు మేడం మరియు వుషూ కోచ్ అంబాల శిరీష అభినందించారు. మెడల్ సాధించిన విద్యార్థిని సౌత్ జోన్ కి సెలెక్ట్ అయినట్టుగా కోచ్ శిరీష పేర్కొన్నారు.



## మెనూ ప్రకారం భోజనం అందించాలి

**కౌటాల 28 జులై సూర్య మేజర్ న్యూస్**

మండలములోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం ను సోమవారం ఎంపిడిఓ ప్రసాద్ తనిఖీ చేశారు సిబ్బంది హాజరు పరిశీలించి ఏఎన్ఎం మరియు హిందీ, సాంఘిక శాస్త్రం పోస్టులు ఖాళీగా ఉన్నట్టు గమనుంచి తరువాత తరగతి గదిలో విద్యార్థుల అభ్యాసన సామర్థ్యం పరిశీలించి 5 వ తరగతి వరకు తెలుగు మాధ్యమంలో చదివిన విద్యార్థులు 6 వ తరగతి నుండి ఆంగ్ల మాధ్యమంలో పట్టు సాధించడం కష్టసాధ్యం కావున తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధ్యాపకులకు సూచనలు చేసారు. నిత్యావసర వస్తువులు, కూరగాయల నాణ్యత పరిశీలించి, మంచినీటి ఆర్ఓ ప్లాంట్ పనితీరు పరిశీలించారు. సోలార్ నీటి హీటరు చెడిపోయినందున మరమ్మతులు చేయించుటకు ఉన్నతాధికారులకు నివేదిక సమర్పించడం జరుగుతుందని ఎస్ ఓ పవిత్ర కి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మహేందర్ రెడ్డి ఎంపీఓ ఉన్నారు.



## పొగాకు రహిత సమాజం కొరకు అందరూ కృషి చేయాలి -ప్రిన్సిపాల్ ఆనందం

**ఖానాపూర్ టౌన్ జులై 28 సూర్య మేజర్ న్యూస్**

పొగాకు రహిత సమాజం కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఖానాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఆనందం అన్నారు. సోమవారం రోజు పొగాకు రహిత సమాజం అనే అంశంపై ఖానాపూర్ పట్టణంలో ర్యాలీ నిర్వహించినారు. యువత మేలుకో... పొగాకు మానుకో, పొగాకు వద్దు... ఆరోగ్యమే ముద్దు అంటూ విద్యార్థులు నినాదాలు చేసినారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ క్యాతం సంతోష్ రెడ్డి, అధ్యాపకులు శ్రీదేవి, సరిత, మోహన్, రాజేశ్వర్, రవీందర్, నాగరాజు, బాపు, సుభాష్ తదితరులు ఉన్నారు.



## ఉపాధ్యాయుడి ఉదారత

**ఖానాపూర్ టౌన్ 28 సూర్య మేజర్ న్యూస్**

మండలం లోని మస్కాపూర్ ఉన్నత పాఠశాల తెలుగు స్కూల్ అసిస్టెంట్ వెన్నం అంజయ్య తన స్వంత ఖర్చుతో పాఠశాలలో 6వ తరగతి చదివే 140 మంది విద్యార్థులకు తెలుగు చూచివ్రాత నోట్ బుక్స్,పెన్సిల్,ఎరైసర్, షార్పనర్ లను సోమవారం అందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బోనగిరి నరేందర్ రావు విద్యార్థులకు వాటిని పంపిణీ చేసిన అనంతరం మాట్లాడుతూ చేతి వ్రాత బాగుంటేనే భవిష్యత్తు బాగుంటుందని అన్నారు. ప్రతి రోజు ఒక పేజీ వ్రాసి, రాసే విధానాన్ని పెంపొందించుకోవాలన్నారు. చేతిరాతతో వ్యక్తిత్వం కూడా మెరుగుపడి ఆత్మవిశ్వాసం పెరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కుర్ర శేఖర్,షేక్ ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు



## మొక్కలు నాటి సంరక్షించాలి

**మామడ జులై 28 సూర్య మేజర్ న్యూస్**

మామడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పోలీసు సిబ్బంది ఆధ్వర్యంలో



కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. వారు మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుంచే పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలన్నారు. ప్రతి ఒకరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పర్వేజ్, నిఖిల్, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తును కాల్చే స్తున్న ఫ్రీ ఫైర్ గేమ్

### -ఫ్రీ ఫైర్ గేమ్ ను నిషేధించాలి అంటున్న మేధావులు

**ఖానాపూర్ టౌన్ సూర్య మేజర్ న్యూస్**

గత కొన్ని సంవత్సరాల క్రితం పబ్జీ గేమ్ విద్యార్థుల యువకుల జీవితాలను పాడుచేసింది. ఇప్పుడు ఆ స్థానమును ఫ్రీ ఫైర్ వీడియో గేమ్ ఆక్రమించి, విద్యార్థుల యువకుల జీవితాలను నాశనం చేస్తుంది. ఈ ఆటకు బానిసలైన విద్యార్థులు, యువకులు చదువులకు ఎగనామం పెడుతూ ఆటలో లీనమైపోతున్నారు. విద్యార్థుల బంగారు భవిష్యత్తును ఈ వీడియో గేమ్ కాల్చివేస్తుంది అనడంలో సందేహం లేదు. విద్యార్థుల జీవితాలను కాల్చివేస్తున్న ఈ గేమ్ ను నిషేధించాలని మేధావులు అంటున్నారు. గడిచిన ఐదు సంవత్సరాలలో ప్రపంచంలోనే అత్యధికంగా డౌన్లోడ్ చేసుకున్న ఆటగా ఈ వీడియో గేమ్ రికార్డు సృష్టించింది. దీనిని 2019 సంవత్సరంలో గారినా అనే సింగాపూర్ కంపెనీ తయారుచేసింది. ఈ ఆట ఎంత ప్రమాదకరమైనది అంటే, ఒకసారి విద్యార్థులు ఈ ఆటకు అలవాటు పడితే వారికి చదువు మీద ధ్యాస ఉండదు, చదవాలనే కోరిక ఉండదు. అనుక్షణం వీరి మనసంతా ఈ ఆట పైనే ఉంటుంది అంటే ఈ ఆట ఎంత ప్రమాదకరమో అర్థమవుతుంది. ఇటువంటి ప్రమాదకరమైన మొబైల్ గేమ్ ఇప్పుడు కానాపూర్ పట్టణంలో హల్ చల్ చేస్తుంది. ఉదయము తెల్లవారినప్పటి నుండి బడికి వెళ్ళే దాకా, సాయంత్రము బడి నుండి వచ్చి రాత్రి నిద్ర పోయేదాకా విద్యార్థులు ఈ ఆటలో నిమగ్నమైపోతున్నారు. బడిలో సైతం విద్యార్థులు వారి స్నేహితులతో ఈ ఫ్రీ ఫైర్ గేమ్ గురించి ముచ్చటిస్తున్నారు. ఈ గేమ్ ను ఒక్కరే కాకుండా కొంతమంది కలిసి ఆడుతారు. ప్రపంచంలో ఎక్కడో ఉన్న వ్యక్తితో కలిసి ఈ ఆట ఆడవచ్చు. ఈ ఆటలో శత్రువుల గ్రూపు, మిత్రుల గ్రూపు ఉంటుంది. ఆటలో శత్రువుల గ్రూప్ లోని సభ్యులను చంపడమే వీరి టార్గెట్. ఒకవేళ వారి గ్రూపుకు సంబంధించిన వ్యక్తి ఎవరైనా ఆటలో చనిపోతే వారికి తిరిగి ప్రాణం పోస్తారు. ఎక్కడో ఉన్న వ్యక్తులను మిత్రులుగా చేసుకొని ఈ ఆట ఆడుతారు. ఈ ఆట ఆడుతున్నప్పుడు వారి మానసిక పరిస్థితి ఎంతో ఆందోళనకరంగా ఉంటుంది. కొట్టరా కొట్టు, చంపరా చంపు, నీ వెనుక శత్రువు ఉన్నాడు జాగ్రత్త, అక్కడే ఆగు అంటూ పిచ్చి పట్టినట్లు అరుస్తూ ఆట ఆడుతారు. కొంతమంది విద్యార్థులు ఆటలు డైమండ్స్ కొనుక్కోవడానికి డబ్బులు వెచ్చిస్తూ ఆర్థికంగా నష్టపోతున్నారు. ఈ ఆట ఆడుతున్నప్పుడు వారికి టైం తెలువదు, టైం కు భోజనం చేయాలనే ద్యాస ఉండదు, సరైన నిద్ర ఉండదు అంటే యువకులు ఎంతగా ఈ ఆటకు బానిసైనారో అర్థమవుతుంది. కొంతమంది విద్యార్థులు ఈ ఆటకు బానిసై పిచ్చివారిలా ప్రవర్తించిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి.

విద్యార్థుల యువకుల జీవితాలతో చెలగాటమాడుతున్న ఈ ఆటను రద్దు చేసే దిశగా ప్రభుత్వము చర్యలు తీసుకోవాలని మేధావులు అంటున్నారు. ఫ్రీ ఫైర్ గేమ్ ఆడుతున్న వారిని పోలీసులు గుర్తించి, వారికి కౌన్సిలింగ్ ఇవ్వాలని అంటున్నారు. తరగతి గదిలో విద్యార్థులకు ఫ్రీ ఫైర్ లాంటి వీడియో గేమ్ ల వలన కలిగే నష్టాలను ఉపాధ్యాయులు వివరించాలి. స్వచ్ఛంద సంస్థలు సైతం ముందు వరసలో ఉండి ఫ్రీ ఫైర్ గేమ్ నిషేధానికి కృషి చేయాలి. తల్లిదండ్రులు వీలైనంత మట్టుకు పిల్లలకు సెల్ ఫోన్లు ఇవ్వకపోవడమే మంచిది. సెల్ ఫోన్లు ఇచ్చి వారి బంగారు భవిష్యత్తును నాశనం చేయవద్దని మేధావులు కోరుతున్నారు.

## పార్టీ పరిష్టానికి గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలు

### -రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ సుభాష్ యాకరన్

**నేరడిగొండ జులై 27 సూర్య మేజర్ న్యూస్:**

పార్టీ పరిష్టానికి గ్రామాలే పట్టుకొమ్మలని( ఆయువని) తెలంగాణ పంచాయతీ రాజ్ సంఘటన్ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ సుభాష్ వ్యాకరణ్ అన్నారు. సోమవారం బోథ్ నియోజవర్గంలోని నేరగొండ మండలంలో ని క్యాంప్ కార్యాలయంలో మండలములోని వివిధ మండల ముఖ్య నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ జిల్లా అధ్యక్షులు మరియు బోథ్ యోజకవర్గం ఇంచార్జ్ ఆడు గజేంద్ర మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి గ్రామాలలో రాజీవ్ పంచాయతీరాజ్ సంఘటన్ ద్వారా ప్రజల్లోకి వెళితే గ్రామాలలో ఉన్న సమస్యల్ని తెలుసుకొని ప్రజల సమస్యలు పరిష్కరించడం జరుగుతుందని అన్నారు అలాగే పార్టీ బలోపేతం అవుతుందని ఈ సమావేశంలో తెలియజేశారు. ఈ సమావేశం ద్వారా ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలను తీరుస్తూ పార్టీ బలోపేతానికి ఇది ఒక్క అవకాశం అవుతుందని ఆయన తెలియజేశారు. అలాగే పార్టీ బలోపేతానికి గ్రామాలలో ఉన్న వారు గ్రామ కన్వీనర్ గాని మండల కన్వీనర్ గాని పనిచేయాలని అన్నారు. పార్టీలో పని చేసే ప్రతి వ్యక్తిని పార్టీ గుర్తిస్తుందని వారికి రానున్న రోజుల్లో పార్టీలో మంచి పేరు వస్తుందని సమావేశంలో తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో బోథ్ ఇచ్చోడ మార్కెటింగ్ కమిటీ చైర్మన్లు బొద్దు గంగారెడ్డి, సత్యవతి కోటేష్, బోత్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ %a% నేరడి గొండ మండల అధ్యక్షులు ఆడే వసంతరావు, ఇచ్చోడ బ్లాక్ ఆత్మ చైర్మన్ %a% భీంపూర్ మండల అధ్యక్షుడు కామన్ అశోక్, తలమడుగు మాజీ ఎంపీపీ అండ్ మండల



అధ్యక్షులు కళ్యాణం రాజేశ్వర్, బోథ్ నియోజవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బద్దం పోతారెడ్డి బోథ్ యోజకవర్గం ఎస్సీ సెల్ చైర్మన్ లక్ష్మణ్, బోథ్ నియోజకవర్గం మైనార్టీ చైర్మన్ ముస్తఫా, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ రమేష్ బత్తుల, మహిళా సీనియర్ నాయకురాలు మాజీ ఏఎంసి చైర్మన్ ఆడే శీల, ఇచ్చోడ మండల అధ్యక్షుడు కళ్లెం నారాయణరెడ్డి, సిరికొండ మండల అధ్యక్షులు షేక్ ఇమామ్, తాంసి మండల అధ్యక్షులు కౌడాల నారాయణ, ఈ సమావేశంలో నియోజకవర్గ మండల నాయకులు కార్యకర్తలు మాజీ సర్పంచులు ఉపసర్పంచులు మాజీ ఎంపీటీసీలు మాజీ జడ్పిటిసిలు మాజీ ఎంపీపీలు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## పొలంలో నాటువేయు సమయంలో కొనలు తుంచు విధానంపై అవగాహన

**మందమర్రి, జులై 28, సూర్య మేజర్ న్యూస్**

వరి నారు మొక్కల చివర్లను కత్తిరించడం ద్వారా వరిలో వచ్చే కాండం తొలుచు పురుగును అరికట్టవచ్చని మండల వ్యవసాయ విస్తరణ అధికారి ముత్యం తిరుపతి వ్యవసాయ కూలీలకు సూచించారు. సోమవారం మందమర్రి మండలం వెంకటాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని గుడిపల్లి గ్రామంలో నారుమడి నుండి నారును ప్రధాన పొలంలో నాటువేయు సమయంలో నారు కొనలు తుంచడంపై రైతులకు, వ్యవసాయ కూలీలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి నాట్ల సమయంలో కొనలు తుంచడం ద్వారా పురుగు మందుల పెట్టుబడి తగ్గడమే కాకుండా నేలను



వాతావరణాన్ని కాలుష్యం బారి నుండి కాపాడుకోవచ్చని, నాట్ల సమయంలో ఒక గుడ్డకు రెండు నుంచి మూడు నారు కర్రలను మాత్రమే వినియోగించాలని, గుడ్డకు గుడ్డకు మధ్య కేవలము 15 సెంటీమీటర్ల ఎడం ఉంచాలని అన్నారు. నారు కర్రలను ఎక్కువగా వినియోగించడం ద్వారా గాలి, వెలుతురు, పోషకాల వినియోగంలో కర్రల మధ్య పోటీ ఏర్పడి సరైన పిలకలు రాక దిగుబడులు తగ్గు తాయని, ఒక గుడ్డకు కేవలం రెండు నుంచి మూడు నారు కర్రలను మాత్రమే వినియో గించాలన్నారు. మహిళా రైతు కూలీలు చిన్న చిన్న పద్ధతులను పాటిస్తే రైతులు సరైన దిగుబడులు పొందడానికి అవకాశం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు, వ్యవసాయ కూలీలు పాల్గొన్నారు.

## అంగన్వాడి ఆయాలు టీచర్లు రిటైర్మెంట్ అయిన గాని అందని బెనిఫిట్స్ ఆందోళనలో ఆయాలు పట్టించుకోని ప్రభుత్వాం

కలెక్టర్ కు మెమోరాండం. యూనియన్ లీడర్ కే రాధ. నేరడిగొండ జులై 28 సూర్య మేజర్ న్యూస్. అంగన్వాడి టీచర్లు ఆయాలు ఎదుర్కొంటున్న పలు సమస్యలతో కూడిన మెమోరాండమును సోమవారం ప్రజా ఫిర్యాదుల భాగంలో యూనియన్ లీడర్ కె రాధ



అనుచరులు కలిసి వినతి పత్రం అందజేశారు. ఆయాలు రిటైర్మెంట్ అయినా గాని ఇంతవరకు వారికి ప్రభుత్వం పారితోషకం ఇవ్వలేదని, అలాగే రిటైర్మెంట్ అయిన అంగన్వాడి టీచర్లు ఆయాలు ఖాళీలను ప్రభుత్వం చూపెట్టాలని వినతి పత్రంలో తెలియజేశారు, అలాగే టీచర్లకు ఆరోగ్య బిల్లు ఇవ్వాలని కలెక్టర్ రాజర్షి షా కు వినతిపత్రం రూపంలో తెలియజేశారు. అలాగే ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రీస్కూల్ అంగన్వాడి టీచర్లకు ఇవ్వాలని కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ వినతి పత్రం అందజేసిన వారిలో కే రాధా సుజాత,గంగమ్మ మమత తదితరులు ఉన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం -ఎమ్మెల్సీ దండే విఠల్

**కాగజ్నగర్ టౌన్ జూలై 28 సూర్య మేజర్ న్యూస్**

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ సర్కార్ అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం పని చేస్తోందని ఆదిలాబాద్ ఎమ్మెల్సీ దండె విఠల్ అన్నారు. సోమవారం ఆయన సిర్పూర్ (టి) మండల కేంద్రంలోని రైతు వేదిక లో జిల్లా కలెక్టర్



వెంకటేష్ ధోత్రే, జాయింట్ కలెక్టర్ డేవిడ్, సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా లతో కలిసి లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్సీ దండె విఠల్ మాట్లాడుతూ గత 10 ఏళ్ల పాటు అధికారంలో ఉన్న ప్రభుత్వం పేదలకు రేషన్ కార్డులు ఇవ్వకుండా జాప్యం చేసిందన్నారు. కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రయోజనాలకు అనుగుణంగా పని చేస్తోందని అన్నారు. అర్హులైన ప్రతి పేదవాడికి రేషన్ కార్డులు వస్తాయన్నారు. పేద కుటుంబాల ఆర్థిక భారాన్ని తగ్గించడం కోసం ప్రజా ప్రభుత్వం నిత్యం పాటు పడుతోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు రేషన్ కార్డులను పంపిణీ బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి

**నిర్మల్ జూలై 28, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ రూరల్ మండలానికి చెందిన 1050 మంది లబ్ధిదారులకు మండలంలోని వెంగ్వాపేట్ గ్రామ మున్నూరు కాపు సంఘంలో కొత్త రేషన్ కార్డులను బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి పంపిణీ చేశారు. కేంద్ర ప్రభుత్వం పేదల అభ్యున్నతికి పాటుపడుతుందని, గత 5 సంవత్సరాలుగా దేశ వ్యాప్తంగా ప్రజలకు ఉచిత రేషన్ బియ్యం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రతీ సంక్షేమ పథకానికి రేషన్ కార్డు అవసరం ఉందని, పెన్షన్ రావాలన్న , సీఎంఆర్ఎఫ్ కు దరఖాస్తు చేసుకోవాలన్న రేషన్ కార్డు అవసరం తప్పనిసరి ఉందని, ఇంకా రేషన్




కార్డు లేనివారు తప్పనిసరి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, నాయకులు రావుల రాంనాథ్, జమాల్, వెంకట్ రెడ్డి తో పాటు ఆర్డీవో రత్నా కళ్యాణి, ఎమ్మార్వో, ఎంపీడీవో, మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు ముఖ్య కార్యాలయం నందు నిర్వహించిన గ్రీవెన్స్ డే

## ఫిర్యాదుల్ని స్వీకరించిన జిల్లా ఎస్పీ డా: జి.జానకి షర్మిల

**నిర్మల్ జూలై 28, సూర్య మేజర్ న్యూస్**

సోమవారం జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయం నందు నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి నిర్మల్ డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఆర్జీదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించి వెంటనే పిర్యాదు దారుల ముందే సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ల ద్వారా బాధితులకు చట్టపరంగా అందాల్సిన సహాయాన్ని అందిస్తూ వారి సమస్యలను పరిష్కరించాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు.



# సింగరేణి కార్మికులు ఉద్యమాలకు సిద్ధం కావాలని విజ్ఞప్తి

## -యాదగిరి సత్తయ్య అధ్యక్షులు

**శ్రీరాంపూర్, జూలై 28, సూర్య మేజర్ న్యూస్:**

శ్రీరాంపూర్ ఏరియా ఆర్కే న్యూటెక్ గనిపై సమావేశం లో ముఖ్య అతిథిగా యాదగిరి సత్తయ్య అధ్యక్షులు పాల్గొని మాట్లాడుతూ, బొగ్గు పరిశ్రమ పరిరక్షణ, కార్మిక హక్కుల సంరక్షణ లక్ష్యంగా చేపట్టిన దేశవ్యాప్త ఆందోళన కార్యక్రమాలు, ఉద్యమాలను సింగరేణి కార్మికులు సిద్ధం కావాలని విజ్ఞప్తి చేసినారు. గతంలో 1.3 లక్షల ఉద్యోగులతో 30 మిలియన్ టన్నుల ఉత్పత్తి జరిగిందని ప్రస్తుతం 39వేల ఉద్యోగులతో 70 మిలియన్ టన్నుల ఉత్పత్తి జరుగుతోందని కోల్ ఇండియాలో 6.5 లక్షల ఉద్యోగులు ఉండగా, ప్రస్తుతం 2 లక్షల ఉద్యోగులతో 800 మిలియన్ టన్నులు ఉత్పత్తి చేస్తున్నారు.




ఉత్పత్తిలో పెరుగుదల గణనీయంగా పెరిగిందని, ఉద్యోగుల సంఖ్య భారీగా తగ్గిందని తెలిపినారు. శాశ్వత ఉద్యోగుల సంఖ్య తగ్గుతూ, తక్కువ వేతనం, భద్రత లేని పరిస్థితుల్లో కాంట్రాక్ట్ కార్మికులను వినియోగిస్తున్నారు. వారికి కనీస వేతనాలు (హెచ్ పి సి), సురక్షిత పని వాతావరణం, వైద్య సదుపాయాలు, నివాస క్వార్టర్లు లేవుని ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసినారు. తెలంగాణ రాష్ట్రం గత 12సంవత్సరాలుగా కనీస వేతన సవర జరగలేదని సింగరేణిలో కోల్ ఇండియా మాదిరిగా హై పవర్ కమిటీ వేతనాలు ఇప్పటికీ అమలు కాలేదని వెంటనే అమలు చేయుటకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసినారు. సింగరేణిలో రాజకీయ జోక్యం విచ్చలవిడిగా పెరిగిందని, సంస్థలు పరిపాలన విభాగం గాడు తప్పిందని అందుకే రాజకీయ జోక్యం తగ్గించుకోవాలని విజ్ఞప్తి చేసినారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి సింగరేణి పరిశ్రమకు రావలసిన బొగ్గు విద్యుత్తు బకాయిలు ట్రాన్స్కో%-%జెన్కో సంస్థల బకాయిలు గత ప్రభుత్వ హయాంలో రూ. 26,000 కోట్లు బకాయిలు ఉండగా, ప్రస్తుత ప్రభుత్వం హయాంలో ఆ మొత్తం రూ. 39,661.57 కోట్లుకి పెరిగిందని విద్యుత్ బొగ్గుబకాయలు చెల్లించుటకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసినారు. బొగ్గు బకాయిలు ?14,743.25 కోట్లు,విద్యుత్ బకాయిలు ?24,918.32 కోట్లు చెల్లింపులకు ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపినారు, అఖిల భారతీయ ఖదాన్ మజ్దూర్ సంఘ్ వర్కింగ్ కమిటీ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించి ఉద్యోగ భద్రత, బొగ్గు పరిశ్రమల భవిష్యత్తు, సాంకేతిక సామర్థ్యం పరిరక్షణ కోసం కార్మికులు మరియు ప్రజలతో కలసి ఒక ఉద్యమ కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు నిర్ణయం తీసుకుందని తెలిపినారు. సింగరేణి కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేసినారు. పర్మనెంట్ కార్మికుల సంఖ్య పెంచాలని కనీసం 50% ఉత్పత్తి శాశ్వత ఉద్యోగులతో ఉత్పత్తి జరగాలని విజ్ఞప్తి చేసినారు, కాంట్రాక్ట్ కార్మికులకు హై పవర్ కమిటీ వేతనాలు, సీఎం పిఎఫ్ ఖాతాలు, వైద్యం, క్వార్టర్లు కల్పించాలని డిమాండ్ చేసినారు, బొగ్గు సంస్థల్లో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు ఏర్పాటు చేయాలని, కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ వ్యవస్థను పూర్తిగా ఆన్లైన్ చేసి పెన్షన్ సమస్యలు పరిష్కారం చేయాలి, తెలంగాణ ప్రభుత్వం ?39,661.57 కోట్ల బకాయిలు వెంటనే చెల్లించాలని, చట్టబద్ధ బొగ్గు గనుల సేఫ్టీ/భద్రతా చర్యలు అమలు చేయాలి, కాలుష్య నియంత్రణ చర్యలు తీసుకోవాలి, సింగరేణి,కోల్ ఇండియాలలో యూనియన్ వెరిఫికేషన్ ఒకే విధానంలో జరగాలని, అపెక్స్ కమిటీ, జాయింట్ కన్సల్టేటివ్ కమిటీ, వెల్ఫేర్, సేఫ్టీ కమిటీల సమావేశాలు నియమితంగా జరగాలి, సింగరేణి కార్మికులకు కోల్ ఇండియా మాదిరిగా అలవెన్స్ లపై ఆదాయ పన్ను రియంబర్స్ మెంటు చెల్లించాలని, తదితర డిమాండ్ల పరిష్కారం కొరకు దేశవ్యాప్త ఆందోళన కార్యక్రమాలలో సింగరేణి కార్మికులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చినారు.

నాతాడి శ్రీధర్ రెడ్డి ఏరియా ఉపాధ్యక్షులు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొన్న మాదాసి రవీందర్ కేంద్ర కార్యదర్శి, రాగం రాజేందర్ ఏరియా కార్యదర్శి, బోయిన మల్లయ్య జాయింట్ సెక్రెటరీ, గొల్ల మహేందర్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ, కిరణ్ కుమార్ డివిజన్ నాయకులు, చెన్నూరు శ్రీనివాస్, కొండీళ్ల శ్యామ్ కుమార్, మోతే ఓదెలు, కుంట రాజు, కుమ్మరి చంద్రశేఖర్, బుర్ర అరుణ్ గౌడ్, మిట్టపల్లి మొగిలి , నీరటి సురేష్ కుమార్ బిఎంఎస్ జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గుర్తింపు సంఘంతో 8 వ నిర్మాణాత్మక సమీక్షా సమావేశం

## -ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యం

## -జిఎం జి దేవేందర్

**మందమర్రి, జులై 28, సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి సంస్థ ఉత్పత్తి, ఉత్పాదకతలోనే కాకుండా ఉద్యోగుల సంక్షేమానికి కూడా ఎక్కువ ప్రాదాన్యతను ఇస్తుందని ఏరియా జనరల్ మేనేజర్ జి దేవేందర్ అన్నారు. సోమవారం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలోనీ కాన్ఫరెన్స్ హాల్ లో ఏరియా జిఎం జి దేవేందర్ అధ్యక్షతన గుర్తింపు సంఘం (ఏఐటియుసి) యూనియన్ నాయకులు, 6 మెన్ కమిటీ సభ్యులతో 8వ స్ట్రక్చర్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గడిచిన స్ట్రక్చర్ సమావేశంలో జరిగిన పనుల పురోగతిపై అలాగే 16 డిమాండ్లపై చర్చించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను జీఎం దృష్టికి తీసుకువచ్చారు. టెండర్స్ సూపర్వైజర్స్ తో పాటు ఇతర ఖాళీలను భర్తీ చేయాలని, నాణ్యమైన బూట్లను, రెయిన్ కోట్లు ఇవ్వాలని కోరారు. అలాగే సింగరేణి క్వార్టర్లకు వైరింగ్, రిపేరింగ్ చేయడానికి త్వరితగతిన పూర్తి చేయాలని, ఎల్ఈడి స్ట్రీట్ లైట్లు వేయాలని, గనుల్లో నాణ్యమైన డ్రిల్ రాడ్స్, బ్లాస్టింగ్



ఎక్స్ప్లోడర్స్ ఇవ్వాలని, వర్క్ షాప్ మిషన్ షాఫ్ట్ మిషన్స్ కార్పొరేట్ కు పంపి కొత్తవి కొనుగోలు చేయాలని, ఏరియాలోని గనుల్లో కార్మికుల ఇబ్బందులను వెంటనే పరిష్కరించాలని గుర్తింపు సంఘం నాయకులు కోరారు. అనంతరం జిఎం జి దేవేందర్ మాట్లాడుతూ సంస్థ అభివృద్ధిలో ఉత్పత్తి ఉత్పాదకతలో కార్మిక సంఘాల పాత్ర చాలా కీలకమైనదని, గుర్తింపు సంఘం నాయకులు ప్రస్తావించిన సమస్యలను వెంటనే పరిష్కరించి కార్మికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇప్పటి వరకు ఏవిధముగా ఉత్పత్తి లక్ష్య సాధనలో సహకరించారో ఇక ముందు కూడా అలాగే సహకరించాలని వారిని కోరారు. కార్మిక సంఘం నాయకులు కార్మికుల సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కారానికి తగిన కృషి చేస్తానన్నారు. ఈ సమావేశంలో ఎస్ఓ టు జిఎం విజయ ప్రసాద్, ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, కేకే గ్రూప్ ఏజెంట్ రాంబాబు, కేకే ఓసి ప్రాజెక్ట్ అధికారి మల్లయ్య, ఏరియా స్టోర్స్ డీజీఎం ఈ అండ్ ఎం సురేష్, ఇన్చార్జి ఏరియా ఇంజనీర్ బాలాజీ భగవతి జ, ఐఈడి,ఎస్ఈ కిరణ్ కుమార్, సివిల్ ఎస్ఈ రాము, డివై పిఎం సందీప్, రామకృష్ణాపూర్ బ్రాంచ్ సెక్రటరీ అక్బర్ అలీ, బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్, సీనియర్ అధికారులు, ఏఐటీయూసీ యూనియన్ నాయకులు బీమనాధుని సుదర్శన్, టేకుమట్ల తిరుపతి, తిరుపతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ కార్మికులకు రెయిన్ కోర్ట్స్ అందజేత

**పెంబి, జులై 28,సూర్య మేజర్ న్యూస్:**

గ్రామ పంచాయతీలలో పారిశద్య కార్మికులు చేస్తున్నా పని గొప్పదని,గ్రామాల పరిశుభ్రత కార్మికులతోనే సాధ్యం అని పెంబి గ్రామ మాజీ సర్పంచ్ ఆర్గుల శేఖర్ గౌడ్ అన్నారు. సోమవారం పెంబి గ్రామ పంచాయతీలో గ్రామ పంచాయతీ కార్మికులకు వర్ష కాలం దృశ్య వారికి రెయిన్ కోర్ట్ లను పంపిణి చేశారు.గ్రామాల పరిశుభ్రతకు చేస్తున్న కృషిని అభినందించారు. ఎండ, వాన అనక గ్రమంలో పారిశుద్ధ కార్మికులు పరిశుభ్రతకు కృషి చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జగన్ రావ్, గోదూరి సరోజ పాకాల సంతోష్,శంకర్ యాదవ్, నర్సయ్య, రాంరెడ్డి, కుర్బన్, ధర్మన్న, రాజన్న తదితరులు ఉన్నారు.